



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబరు 25, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## డిసెంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

-2లో



## ఐటీ, ఈడీ, సీబీఐని అడ్డు పెట్టుకొని కక్షసాధింపు చర్యలు

**వారి బెదిరింపులకు భయపడేవారు ఇక్కడ ఎవరూలేరు**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

-2లో

# తిహార్ జైలుకు అభిషేక్ బోయినపల్లి

**ఈడీ కేసులో 14 రోజుల రిమాండ్..**

**నాయర్ కస్టడీ 2 రోజుల పొడిగింపు**

**త్వరలో ఈడీ చేతికి ఫోరెన్సిక్ నివేదిక..**

**నేడు సీబీఐ చార్జిషీట్ దాఖలు**

**శరత్‌రెడ్డికి ఇంటి భోజనానికి నో..**

**ఢిల్లీ లిక్కర్ స్కాంపై ప్రత్యేక కోర్టు విచారణ**



న్యూఢిల్లీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఈడీ అరెస్టు చేసిన హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అభిషేక్ బోయినపల్లికి సీబీఐ ప్రత్యేక కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దాంతో ఆయన్ను అధికారులు తిహార్ జైలుకు తరలించారు. ఇదే కేసులో నిందితుడు విజయ్ నాయర్‌తోపాటు అభిషేక్‌ను కస్టడీలోకి తీసుకొని 10 రోజులపాటు ఈడీ అధికారులు విచారించిన సంగతి తెలిసిందే. కస్టడీ గడువు ముగియడంతో గురువారం వారిద్దరినీ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులోని సీబీఐ ప్రత్యేక జడ్జి ఎంకే నాగ్‌పాల్ ఎదుట ఈడీ అధికారులు హాజరుపర్చారు. విజయ్ నాయర్ కస్టడీని మరో 5 రోజులు పొడిగించాలని ఈడీ విజ్ఞప్తి చేయగా... 2 రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. అయితే, అభిషేక్‌ను విచారించాల్సింది ఏమీ లేదని, రిమాండ్‌కు పంపించాలని ఈడీ కోరింది. దాంతో 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ జడ్జి నాగ్‌పాల్ ఉత్తర్వులు జారీచేశారు. తనతోపాటు మందులు, నీటిని వేడి చేసుకునే కెటిల్, మూడు పుస్తకాలు, ఉన్ని దుస్తులను జైలుకు తీసుకెళ్లడానికి అభిషేక్‌కు కోర్టు అనుమతించింది. కాగా, విచారణ సందర్భంగా ఈడీ తరఫు న్యాయవాది వాదిస్తూ.... విజయ్ నాయర్ ల్యాప్‌టాపకు సంబంధించిన నివేదిక రెండు రోజుల్లో గాంధీనగర్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ లాబ్ నుంచి వస్తుందని తెలిపారు. విజయ్ నాయర్‌తో కలిపి విచారించడానికి మరో ముగ్గురికి సమన్లు జారీచేసినట్లు చెప్పారు. ఈ దశలో జోక్యం చేసుకున్న జడ్జి... 'జైల్లో కూడా విచారించవచ్చు కదా? కస్టడీ ఎందుకు? ల్యాప్‌టాప్ బ్యాకప్ తీసుకోడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారు' అని ఈడీని ప్రశ్నించారు. హార్డ్‌డిస్క్, మెయిల్ పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి సాంకేతిక అంశాల వల్ల ఆలస్యమైందని ఈడీ న్యాయవాదులు తెలిపారు. వాటిని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాయర్ తరఫు న్యాయవాదులు వాదిస్తూ... గత 5 రోజుల కస్టడీ సమయంలో తొలి 3 రోజులు విజయ్ నాయర్‌ను విచారించలేదని, కేవలం చివరి 2 రోజులు మాత్రమే విచారించారని తెలిపారు. కస్టడీలోకి తీసుకోవడం ఎందుకన్న ప్రశ్నకు ఈడీ కొత్త కారణాలు లెప్పలేదని, పాత కారణాలతో మళ్లీ కస్టడీకి కోరడం సరికాదని పేర్కొన్నారు. వాదనలు విన్న జడ్జి... నాయర్‌కు మరో 2 రోజులపాటు కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

### అభిషేక్, నాయర్‌కు హైకోర్టు నోటీసులు

మరోవైపు... అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్‌లకు బెయిల్ మంజూరు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ హైకోర్టులో సవాలు చేసింది. దీనిపై గురువారం విచారణ జరిపిన న్యాయమూర్తి యోగేశ్ ఖన్నా... వారిద్దరికీ నోటీసులు జారీచేశారు. డిసెంబరు 1లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను అదే నెల 5కు వాయిదావేశారు. విచారణ సందర్భంగా "ఇదే కేసులో వారిద్దరు ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారు. బెయిల్ తీర్పుపై స్టే విధించాలని ఎందుకు అడుగుతున్నారు? అంత తొందర ఎందుకు? వాళ్లు సమాధానం ఇచ్చిన తర్వాత చూస్తాం" అని న్యాయమూర్తి ఖన్నా వ్యాఖ్యానించారు. దానికి సీబీఐ తరఫు న్యాయవాది నిఖిల్ గోయల్ స్పందిస్తూ... బెయిల్ ఇవ్వడానికి కింది కోర్టు జడ్జి పేర్కొన్న కారణాలు హేతుబద్ధంగా లేవని తెలిపారు. దర్యాప్తు కీలక దశలో ఉండగా బెయిల్ మంజూరు చేయడం సరికాదని, దాని వల్ల సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని వాదించారు. నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది

- మిగతా 2వ పేజీలో



## మంత్రి మల్లారెడ్డితో పాటు 14 మందికి ఐటీ నోటీసులు

ఐటీ (ఆదాయపు పన్ను విభాగం) సోదాల్లో భాగంగా మంత్రి మల్లారెడ్డితో పాటు 14 మందికి అధికారులు నోటీసులిచ్చారు. సోమ, మంగళ వారాల్లో (28,29 తేదీల్లో) విచారణను ఎదుర్కోవాలని, ఐటీ అధికారుల ఎదుట హాజరుకావాలన్నారు. మల్లారెడ్డి సోదరులు, కుమారులు, అల్లుడుతో పాటు సన్నిహితులు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ఆస్తుల లావాదేవీలతో పాటు ఆర్థిక లావాదేవీల వ్యవహారాలపై వీరందరిని ఐటీ అధికారులు విచారించనున్నారు. విద్యాసంస్థల్లో డొనేషన్లపై ప్రధానంగా ఆరా తీయనున్నట్లు తెలుస్తోంది. మంత్రి మల్లారెడ్డి ఆస్తులపై ఆదాయపు పన్ను శాఖ అధికారుల సోదాలు ముగిశాయి. రెండున్నర రోజుల పాటు 400 మంది అధికారులు 65 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. పలు పత్రాలు, నగదును స్వాధీనం చేసుకున్న ఐటీ బృందాలు.. మంత్రి సహా ఆయన బంధువులకు సమన్లు జారీ చేశారు. ఈనెల 28, 29 తేదీల్లో విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఐటీ అధికార వర్గాలు ఆదేశించాయి.

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఎంపీ రఘురామ కృష్ణరాజుకు సిట్ నోటీసులు



ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిట్ దర్యాప్తు వేగవంతంగా సాగుతోంది. విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు రావాలంటూ 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులు అందజేశారు. గతంలో ఫామ్‌హౌస్ కేసు నిందితులను కలిశారనే ఆరోపణలతో రఘురామకు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఇక సిట్ దర్యాప్తునకు సహకరించని కీలక సూత్రధారులపై అధికారులు చర్యలకు సిద్ధమవుతున్నారు. సిట్ దర్యాప్తు విచారణకు హాజరుకాని కీలక నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ మేరకు బీజేపీ నేత బీఎల్ సంతోష్‌పై సిట్ అధికారులు కేసు నమోదు చేశారు. ఫామ్‌హౌస్ డీల్ వ్యవహారంలో.. సంతోష్‌తో పాటు జగ్గుస్వామి, తుషార్‌పై కేసులు నమోదయ్యాయి. ఇక.. సిట్ విచారణకు బీఎల్ సంతోష్ గైర్హాజరుపై.. రెండురోజుల క్రితం హైకోర్టులో వాదనలు జరిగిన విషయం తెలిసిందే. మళ్లీ 41 సీఆర్ పీసీ నోటీసులు ఇవ్వాలని తెలంగాణ సిట్ అధికారులకు హైకోర్టు ఆదేశించింది. మళ్లీ వాట్సాప్, ఈ మెయిల్ ద్వారా నోటీసులు ఇవ్వాలని హైకోర్టు తెలిపింది. మరోవైపు ఫాంహౌస్ కేసు నిందితుల కస్టడీ కోరుతూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది.

## బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేస్తం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



బీసీ రిజర్వేషన్ల అంశంపై నవంబర్ 26 నుండి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. కోటి సంతకాల సేకరణ చేసి రాష్ట్రపతికి పంపుతామన్న ఆయన... గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. దేశంలో బీసీ జనాభా 52% అయితే 27% రిజర్వేషన్ ఎలా సరిపోతుంది? అని ప్రశ్నించారు. అగ్రవర్ణాల పేదలు 8% ఉంటే 10% రిజర్వేషన్ల ఇచ్చారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఎస్పీ పోరాడితే బీజేపీ అప్పట్లో అడ్డుకుందని ఆరోపించారు. బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీ జనగణన చేయాలని కోరారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తమిళనాడు, జార?ండ్ లాగా తెలంగాణలో కూడా రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఉన్నత న్యాయస్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఖచ్చితంగా కోటా అమలుచేయాలని కోరారు. బీసీ క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అంతా బోగస్ అన్న ఆయన.. సమగ్ర సర్వే ను సీఎం కేసీఆర్ బయట పెట్టాలన్నారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే సవాళ్లను అధిగమించాలి: తమిళిసై



ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే విద్యార్థులు తమ జీవితంలో ఎన్నో సవాళ్లను అధిగమించాల్సి ఉంటుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. టీచింగ్ వృత్తితో పాటు విద్యార్థులను నియంత్రించడం సులభమైన పనికాదని చెప్పారు. పిల్లలను నియంత్రించటం ఎంత కష్టమో కరోనా టైంలో ప్రతి పేరెంట్?కు అర్థమైందన్నారు. మహబూబ్ నగర్?లో పాలమూరు యూనివర్సిటీ 3వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. కృషి , పట్టుదలతో ఉన్నత విద్యలో రాణించి గోల్డ్ మెడల్ పొందిన విద్యార్థులకు , ఫ్యాకల్టీకి, తల్లిదండ్రులకు తమిళిసై సౌందర రాజన్ అభినందనలు తెలిపారు. దేశంలో నేటి విద్యావిధానంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. క్లిష్టమైన టైంలో కరోనాకు వ్యాక్సిన్ కనుగొని ఇండియా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కోగలదని నిరూపించిందన్నారు. అటు పూర్వ విద్యార్థులపై యూనివర్సిటీల భవిష్యత్తు ఆధారపడి ఉందని చెప్పారు.



-2లో

## హైకోర్టు జడ్జిల బదిలీకి సుప్రీం కొలీజియం సిఫారసు


**విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?**

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో
మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జీ
9949222450

యాదాద్రి జిల్లాలోని మండల రిపోర్టర్లుగా
పని చేయాలనే ఉత్సహవంతులు సంప్రదించండి

గణేష్ సాగర్, యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
9908710655



## ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ రంగాలను పరిశీలిస్తున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ సభ్యులు

**నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. తోట గిరి యాదవ్**

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కమిటీలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్. డైరెక్టర్ రమేష్ నాయక్. తదితరులు పాల్గొన్నారు



## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం అంగడిపేట డిఆర్సి గార్డెన్లో జరిగిన చండూరు ఆంధ్రజ్యోతి విలేకరి బరిగెల శ్రీనివాస్ ఉమా దంపతుల పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి వచ్చి చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలా మెట్ల శ్రీహరి. స్వర్ణకారుల సంఘం జిల్లా నాయకులు రాచకొండ రవీంద్ర చారి ఉప్పు కృష్ణ యాదాద్రి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కొండ గిరి గౌడ్ శ్రీధర్ బాబు పాల్గొన్నారు



## నైజాం విముక్తి స్వాతంత్ర అమృతోత్సవాల కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బిజెపి నాయకులు హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని సాయి కన్వెన్షన్ లో నైజాం విముక్తి స్వాతంత్ర అమృత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి నాయకులు బూర నర్సయ్య గౌడ్ సుధా గాని హరి శంకర్ గౌడ్ భువనగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు



## పేదవారికి అండగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం మర్రిగుంత తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తతండా కు చెందిన రమేష్ అనే వ్యక్తి చెవిపోటు తో ఇబ్బంది పడుతున్నాడు వైద్యుల సలహా మేరకు చెవికి శస్త్ర చికిత్స చేపిచ్చుకోవడం జరిగింది గత 2నెలల నుంచి ఇంట్లో నుంచి లేవలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యుడు రమేష్ నాయక్ ద్వారా 5000/-ఆర్థిక సహాయం పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ రవి, నాయకులు పత్య తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్‌లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. దాదాపు వారం రోజుల పాటు సమావేశాలను నిర్వహించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రం ఆంక్షలపై చర్చించనున్నారు. అభ్యుదయ పథంలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విధిస్తున్న అనవసర ఆంక్షలతో 2022 -23 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణకు సమకూరా ల్సిన ఆదాయంలో రూ.40వేలకోట్లకుపైగా తగ్గుదల నమోదైందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో తెలంగాణ అభివృద్ధిని ముందుకు సాగకుండా కేంద్రం అడ్డుకట్ట వేస్తుందని ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలకు సవివరంగా తెలిపేందుకు డిసెంబర్ నెలలో సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో వెంటనే ధరణి వ్యవస్థను రద్దు చేయాలి

టేకుమట్ల: వార్త మిర్రర్ : రాష్ట్రంలో వెంటనే ధరణీ వ్యవస్థను రద్దు చేసి, నిషేధిత జాబితాలో తప్పుగా నమోదైన భూముల సమస్యను పరిష్కరించాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం టేకుమట్ల మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు.అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడానికి తీసుకువచ్చిన ధరణీ పోర్టల్ లో లోపాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం భావిస్తున్నట్లు భూ సమస్యలకి పరిష్కారం దక్కకపోగా, కొత్త సమస్యలు వస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా, గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్,చిట్యాల బ్లాక్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్,మాజీ సర్పంచ్లు పెరుమాండ్ల లింగయ్య గౌడ్,తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,మోతే




రాజమౌళి,మాజీ ఎంపిటిసి తోడేటి కుమార్,మండల నాయకులు ఆడేపు సంపత్,శాస్త్రులా కిరణ్,భూపెల్లి రవీందర్,బండి రవీందర్,అనవెన మొగిలి,ఏళ్ళంకి సంపత్ రావ్,ఎడ్ల రమేష్,నల్లబెల్లి విజేందర్,గోనే శ్రీను లింగంపెల్లీ కిరణ్ రావ్, గొపగాని సదయ్య గౌడ్,పిట్టల రవి,యువజన కాంగ్రెస్ నాయకులు వైనాల యశ్వంత్,జంగా మధుకర్,బొండ్ల మహేష్,యాళ్ళ నరేష్,కానుగంటి మహేందర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం నిత్యాన్నదాన సత్రమునకు సహకరించాలని పిలుపు

**తిరుమల-తిరుపతి పద్మశాలి**

**నిత్య అన్నదాన సత్రమునకు 25,116/- విరాళం**

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి దంపతులు అంకం చంద్రమౌళి -చంద్రకళ పద్మశాలి అఫీషియల్, ప్రొఫెసనల్ అసోసియేషన్ దేవరకొండ నియోజకవర్గం తిరుమల -తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మశాలి నిత్యా అన్నదాన సత్రంనకు 25,116/- రూపాయలు సత్రం కార్యవర్గ సభ్యులు సిరిపోతు శ్రీరాములు కి అందజేసారు.ఈ సందర్బంగా అంకం చంద్రమౌళి మాట్లాడుతూ తిరుమల -తిరుపతి నిత్య అన్న సత్రంనకు విరాళాము ఇచ్చే అవకాశం కల్పించిన పద్మశాలి సంఘ పెద్దలకు ధన్యవాదములు తెలియజేసారు. శ్రీరాములు మాట్లాడుతూ అంకం చంద్రమౌళి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసారు. పద్మశాలి సంఘ పెద్దలు, యువకులు, వ్యాపారస్తులు,అధిక సంఖ్యలో విరాళాలు అందజేయాలని ఆయన కోరారు. తిరుమల -తిరుపతి దేవస్థానం లో



నిర్మించబోయే అన్నదాన సత్రం సత్రమునకు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకు, ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, సర్వాంగ సుందరంగా సకలసౌకర్యాలు అందజేయుటకు సహకరించగలరు అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సమస్యలపై ధర్నా

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ తహశీల్దార్ కార్యాలయాన్ని రైతులు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చౌటుప్పల్ తహశీల్దార్ కార్యాలయం రైతు ధర్నా కార్యక్రమం నిరసన చేసి తహశీల్దార్ పి శ్యాంసుందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం ముఖ్య అతిథి టిపిసిసి రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోస్టల్ తక్షణమే రద్దు చేయాలని సాగు చేసుకుంటున్న పోడు భూములు రైతులకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు బతికే పరిస్థితి లేదని దేశ ఆర్థిక వ్యవస్థ కుంటు పడ్డదని అన్నారు, ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు లందగిరి భీమయ్య, ఉపసర్పంచులు తీగల చంద్రయ్య, బండ యాదగిరి, మల్కాపురం నరసింహ, ఉదరి శ్యాంసుందర్ దోర్నాల శ్రీనివాస్, మునుకుంట్ల రాజు గౌడ్, తరగం నాగరాజ్, ఊదరీ శ్యాంసుందర్,బోయ దేవేందర్,ఊదరి శ్రీనివాస్, బండారి ప్రభాకర్ రెడ్డి, జెల్ల భవన బుషి,ఎర్ర పెంటయ్య, నీళ్ల నాయక్,శీను నాయక్, చంచల శ్రీనివాస్,లందగిరి యాదయ్య,ఎర్ర శంకర్, చిర్రగోని కృష్ణ,చెరుకు లింగస్వామి గౌడ్,మాదగోని శేఖర్ గౌడ్,నరసింహారెడ్డి, బొంగు రమేష్,వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు,



# ఏస్.టి.పీ-1 పనులు త్వగతిన పూర్తి చేయాలి

**రూ.3.30కోట్లతో ఏస్.టి.పీ పనులు .. పనులలో నాణ్యత పాటించాలి**

**పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు**

**దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ :: ఏస్.టి.పీ-1 (మురుగు నీటిని శుద్ధి చేసే కేంద్రం) పనులను త్వగతిన పూర్తి చేయాలి అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అధికారులకు సూచించారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఏస్.టి.పీ-1(మురుగు నీటిని శుద్ధి చేసే కేంద్రం) పనులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......రూ.3.30కోట్లతో ఏస్.టి.పీ (మురుగు నీటిని శుద్ధి చేసే కేంద్రం) పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అని ఆయన అన్నారు.పనులలో నాణ్యత పాటించాలి అని ఆయన సూచించారు.పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన తెలిపారు. ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,కమిషనర్ వెంకటయ్య,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,ఏఈ రాజు,వాడిత్య దేవేందర్,పొన్నబోయిన సైదులు,మహమ్మద్ రైస్,ముడవత్



జయప్రకాష్ నారాయణ,టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,ముహమ్మద్ తౌఫిక్ ఖాద్రీ,ఇలియస్,పల్లెపు అశోక్,జింకల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.




## ఐటీ, ఈడీ, సీబీఐని అడ్డు పెట్టుకొని కక్షసాధింపు చర్యలు

**వారి బెదిరింపులకు భయపడేవారు ఇక్కడ ఎవరూలేరు**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

బడంగ్‌పేట, నవంబర్ 24 : కులమతాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తూర్పార పట్టాలని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి టీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన మహేశ్వరం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి సబితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రస ంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ అనేక కు తంత్రాలు చేస్తుందని మండిపడ్డారు. ఈడీ, ఐటీ, సీబీఐ వంటి సంస్థలను అడ్డు పెట్టుకొని కక్షపూరితంగా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి ఇంటిని సోదా చేయడానికి 400 నుంచి 600 మంది పెట్టుకొని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. మోదీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా.. అడ్డుకోలేరని తెలిపారు.



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: చల్లమల్ల కృష్ణారెడ్డి

మునుగోడువార్త మిర్రర్ : రాష్ట్రంలోని రైతుల సంక్షేమం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరణి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ధరణి సమస్యలతో రాష్ట్రమంతటా లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులు నేటికీ విడుదల చేయలేదని ఆరోపించారు దీంతో రైతులు బ్యాంకుల లో కొత్త రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రైతు బంధు రైతు బీమా పథకాలను సకాలంలో రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాస నేత మాజీ ఎంపీపీ పోలగోని సత్యం సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు మేకల ప్రదీప్ రెడ్డి కుంభం చెన్నారెడ్డి మాధగోని అంజయ్య బొల్లం వెంకన్న పలు గ్రామ శాఖలు కిష్టాపురం అధ్యక్షులు సురిగి నర్సింహా ఉక్కొండి అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు



## కోరుట్ల పట్టణ ముఖ్య నాయకుల బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న సురభి నవీన్‌కుమార్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 24 : కోరుట్ల పట్టణం లోని కావేరీ గార్డెన్స్ లో అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ సదాశివ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి కోరుట్ల పట్టణ ముఖ్య నాయకుల ,బూత్ అధ్యక్షులు సమావేశం లో పాల్గొన్న బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ మరియు బిజెపి నాయకులు జే ఎన్ వెంకట్ పుదారి అరుణ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బద్దం గంగాధర్ రెడ్డి బిజెపి నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, మురళి,మడవెని నరేష్, టీవీ శేఖర్, బిజెపి నాయకులు సుద్దవెని మహేష్, రమేష్, బింగి వెంకటేష్,బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇంచార్జులు బిజెపి బీ జే వైఎం నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన సర్పంచ్ దారిశెట్టి రాజేష్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 24 : కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన కే నరసయ్యా కి సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయినా 40000/- రూపాయల విలువగల చెక్కును జిల్లా సర్పంచ్ పోరం అధ్యక్షులు, మాదాపూర్ స్థానిక సర్పంచ్ దారిశెట్టి రాజేష్. అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానలు ఏర్పాటు చేయడంపై పల్లె ప్రజల ఆరోగ్య భరోసా !

### సికీలా మెట్ల శ్రీహరి. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో నగరాల్లో బస్తీ దవఖానలు విజయవంతమైన నేపథ్యంలో మున్సిపాలిటీలో గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానలు ఏర్పాటు చేయడం. కెసిఆర్ గొప్పతనం అని అన్నారు సికీలా మెట్ల శ్రీహరి ఉచితంగా 57 రకాల పరీక్షలుతో వైద్య సేవలు లభిస్తాయని ఎంబిబిఎస్ డాక్టర్ స్టాఫ్ నర్సులు ఇతర సిబ్బందితో పల్లె దవాఖానాలతో ప్రజలకు ఉచిత వైద్య సేవలు లభిస్తాయని అన్నారు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిల మెట్ల శ్రీహరి




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 24 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గురువారం సుల్తాన్ పూర్ కు చెందిన ఎన్. మల్లేష్ కు రూ.60 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శంభీపూర్ లోని కార్యాలయంలో అందజేశారు. అర్హులందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్ఎంసీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, మల్లంపేట్ మాజీ ఉపసర్పంచ్ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే: కాంగ్రెస్ నేత బీర్ల ఆలయ్యలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు పట్టణంలోని తాసిల్దార్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న మాట్లాడుతున్న. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని రైతుల విషయాల్లో మోసపూరిత వాగ్దానాలు చేశారని అన్నారు రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి నా ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తా అన్న కేసీఆర్ ఎక్కడ కూడా రుణమాఫీ చేయలేదు అన్నారు.వర్షాలు వస్తున్నా గానీ ఇప్పటి వరకు రైతుల యొక్క వడ్లు కొనుగోలు చేయడం లేదని అన్నారు..రైతులకు ఇచ్చిన వాగ్దానలు అమలుచేయకుండా మోసం చేస్తున్నారని తెలిపారు.ధరణి లో లోపాలు తీసేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఆలేరులో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి లా ఉందని తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే వారి భర్త ఇద్దరు కలిసి ఎలక్షన్స్ వస్తున్నాయని కారణంతో డబ్బులు వెదజల్లి చాపలకు ఎరవేసినట్టు సర్పంచులను ఎంపీటీసీలను కొనుగోలు చేస్తున్నారని మండి పడ్డారు.2023 సంవత్సరంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి,ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని హెచ్చరించారు.

# రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎం.ఆర్.ఓ కార్యాలయం ముందు ధర్నా

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో ముందు నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి , పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులకు వెంటనే లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్ లో ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలని, మరియు పోడు భూములను సాగు చేసుకుంటున్న వాళ్ళందరికీ పట్టాలు అందజేయాలని అన్నారు. రైతు సమస్యలపై తహసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి ,మేడ సురేందర్ రెడ్డి , కాకునూరి బసవయ్య గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం ఓబీసీ రాష్ట్ర నాయకులు మెరుగు శ్రీనివాస్ , తమన్నా గ , మండల పార్టీ నాయకులు ఆవుల పీతాంబర్ రెడ్డి , కంచు గట్ల లింగయ్య యాదవ్ ,తలకొప్పుల సైదులు , పుల్లగాని వెంకటేష్ గౌడ్ ,సర్పంచులు నూకపంగా శ్రీనివాస్ , మచ్చ వెంకన్న ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, ఉగిడి అంజయ్య కందుల నరసింహారెడ్డి ఇమ్రాన్, ప్రతాప్ సింగ్, నాయుడు, నీలకంఠం, రవి, అశోక్ , మోహన్, అశోక్, రాథోడ్, వెంకన్న, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సమస్యలపై ధర్నా కాంగ్రెస్ పార్టీ నేతలు : అధ్యక్షులు గుజ్జుల మహేష్

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి పోర్టల్ రద్దు రైతు భీమా రైతు రుణమాఫీ గిట్టుబాటు ధర ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేయాలని భారీ సంఖ్యలో నాయకులతో కలిసి రైతు సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం నాయబ్ తహసీల్దార్ కి మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు రాములు వెంకటయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ సుదర్శన్ రెడ్డి విష్ణు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ రమేష్ వెంకటేష్ గోపాల్ రమేష్ శివ సాయినాథ్ శ్రీనివాస్ రెడ్డి జంగయ్య గణేష్ శ్రీను శివ నరేందర్ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## రైతులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమి ఏది : కాంగ్రెస్ నేత బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు పట్టనంలోని తహశీల్దార్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యల పై నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని రైతుల విషయాల్లో మోసపూరిత వాగ్దానాలు చేశారని అన్నారు రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి నా ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తా అన్న కేసీఆర్ ఎక్కడ కూడా రుణమాఫీ చేయలేదు అన్నారు.వర్షాలు వస్తున్నా గానీ ఇప్పటి వరకు రైతుల యొక్క వడ్లు కొనుగోలు చేయడం లేదని అన్నారు..రైతులకు ఇచ్చిన వాగ్దానలు అమలుచేయకుండా మోసం చేస్తున్నారని తెలిపారు.ధరణి లో లోపాలు తీసేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఆలేరులో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి లా ఉందని తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే వారి భర్త ఇద్దరు కలిసి ఎలక్షన్స్ వస్తున్నాయని కారణంతో డబ్బులు వెదజల్లి చాపలకు ఎరవేసినట్టు సర్పంచులను ఎంపీటీసీలను కొనుగోలు చేస్తున్నారని మండి పడ్డారు.2023 సంవత్సరంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి,ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని హెచ్చరించారు..



## తెలంగాణ రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ పోరు బాట నర్సారెడ్డి భూపతిరెడ్డి



గండిమైసమ్మ, వార్త మిర్రర్ నవంబర్ 24 : ధరణి పోర్టల్,రుణమాఫీ,రైతు భీమా,రైతు బంధు,పోడు భూముల బాధితుల సమస్యలపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో గండిమైసమ్మ వద్ద తహశీల్దార్ కార్యలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఈ సందర్భంగా నర్సరెడ్డి భూపతిరెడ్డి గ మాట్లాడుతూ ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,ధరణి పోర్టల్ వల్ల రైతు భీమా మరియు రైతు బంధు పథకాలలో కూడా అన్యాయం జరుగుతుంది అని తెలిపారు.ధరణి పోర్టల్ యొక్క సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికరంలోకి వచ్చిన వెంటనే ధరణి ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా పోడు భూముల సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం,కౌన్సిలర్లు రమా మాధవ రెడ్డి,నవిత శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి,దుండిగల్ పిఎసిస్ డైరెక్టర్ శ్రీనివాస్,ఫిషెర్మెన్ కాంగ్రెస్ సెక్రెటరీ పోషి మహేశ్ ముదిరాజ్, మాజీ వర్డ్ సభ్యులు పరశురామ్ గౌడ్, బత్తుల చిరంజీవి, 126 డివిజన్ మెమ్బర్షిప్ ఇంచార్జ్ గడ్డమీది భారత్ గౌడ్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొర అరుణ్,ఎన్ఎస్‌యూఐ నాయకులు బండి సాయి, ఒంపుగూడెం రాజిరెడ్డి, జక్కుల మల్లేష్, కుమార్ యాదవ్,సాధు యాదవ్,ఆర్కల విజయ్ గౌడ్,చింతకింది సురేశ్, మన్నేకుమార్, శ్రీనివాస్,దినేష్,పాల్,నాగ సందీప్,లక్ష్మీ దేవి, అచ్చెమ్మ, అమ్మాజీ, ఫాతిమా, సరోజా,రవి నాయక్, మరియు పెద్ద ఎత్తున రైతులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రూ.39.35 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్

### అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన 47 మంది సీఎం రిలీఫ్ ఫండ్ పథకం లబ్ధిదారులకు రూ.39,35,500/- విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి గురువారం చింతల్ లోని తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహాయం అందిస్తున్నారని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గడిచిన ఏళ్లుగా వేలాది మందికి లక్షల రూపాయలు మంజూరు చేయిస్తూ అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, బాలాజీ నాయక్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వేంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.లక్ష్మా రెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కోఆప్షన్ మెంబర్ సలీం, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్బూద్ అలీ, చందు, జగన్, వేణు యాదవ్, ఫిరోజ్, సిద్ధిక్, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన: దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈ రోజు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి 2 కోట్ల 32 లక్షల 55 వేల రూపాయల వ్యయంతో కూడిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దానిలో భాగంగా చంద్రపురి కాలనీ మల్లికార్జున నగర్ కాలనీ నందు బీ.టీ. రోడ్డు పనులకు బాలాజీ నగర్ కాలనీ నందు బీ.టీ. రోడ్డు పనులకు,ఆదిత్య నగర్ నందు యూ.జీ.డి. పనులకు, వీరన్నగుట్ట నందు యూ.జీ.డి. పనులకు,గాయత్రి నగర్ నందు యూ.జీ.డి. పనులకు,నంది హిల్స్ నందు యూ.జీ.డి. పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చెయడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి మల్లీశ్వరి రెడ్డి మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు జగదీశ్ యాదవ్ కోసనం వెంకట్ రెడ్డి,రుద్ర యాదగిరి ఆనంద్ యాదవ్ స్కైలాబ్ పారంద నర్సింహా రామాచారి అశోక్ యాదవ్ అధికారులు రాజు శ్రీనివాస్ ఈశ్వర్ మరియు సీనియర్ నాయకులు,పలు డివిజన్ కమిటీ సభ్యులు ఉద్యమకారులు కార్యకర్తలు మహిళలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు నాయకులు గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ.. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## నిజాంపేట్‌లో మహా పడి పూజ మహోత్సవంలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ స్ప్రింగ్ వాలీలో ఈ నెల 26న మధ్యాహ్నం.. 28వ తేదీన సాయంత్రం ఆర్జికె వద్ద నిర్వహించనున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనాలని డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్ మరియు నాయకులు ఈరోజు ఎమ్మెల్యే ని చింతల్ లోని కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు చందు, జగన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమలకు సాధ్యం కానీ హామీలతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

### ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బీర్ల ఆయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ కుటుంబ పాలన అమలకు సాధ్యం కానీ ఎన్నో సంక్షేమ పథకాలని ప్రవేశపడుతున్నట్టు ప్రజలను మభ్య పెడుతూ పరిపాలన సాగిస్తున్నారని బిర్ల ఆయిలయ్య ధ్వజ మెత్తారు ఆలేరు నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని కనీస మరమ్మతులు కూడా చేయలేని ఈ ప్రభుత్వం ఓట్లు అడిగే అర్హత లేదని ఆగ్రహించారు. భారత్ జోడోయాత్రతో కేంద్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రానున్న ప్రభుత్వం కాంగ్రెస్ దే అని తెలిపారు కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని సమస్యలను పరిష్కరించాలని కలిసిన నియోజకవర్గం ప్రజలు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.



## కార్పొరేటర్ రావుల శేషగిరిరావు మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ : 24 : గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి రావు స్వాముల తో కలిసి మంత్రాలయ గురు శ్రీ రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది, తిరుగు ప్రయాణం లో మంత్రాలయ మహా పాదయాత్ర చేస్తున్నా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డిని కలవడం జరిగింది, ఈ యాత్రలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెరాస పార్టీ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, యెల్ల గౌడ్, గురుస్వాములు మల్లేష్, బ్రహ్మ చారీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : టీ పి సీ సీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల్ల శివ ప్రసాద్, పున్న గణేశ్ నేత, ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని సరూర్ నగర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం ఎం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేప భాస్కర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా రైతుల పక్షాన నిరంకుశ ధరణి తో కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తుదని అన్నారు. ధరణి పోర్టర్ లో అవకతవకలు పంట రుణమాఫీ పై రైతు బీమా రైతుబంధు అందని రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అందుకే రైతుల కోసం రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రైతు కోసం రైతు సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించడం రైతులకు మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి నల్లేంకి ధనరాజ్ గౌడ్ పంతంగి రాము గౌడ్ గట్ల రవీంద్ర తలాటి రమేష్ నేత ,మహమ్మద్ ఇస్థియాక్ గుల్షన్, బొడ్డుపల్లి మహిందర్ సుధకర్ గౌడ్ యాదగిరి గౌడ్ కరుణకర్ గౌడ్ , జ్ఞానేశ్వర్ యాదవ్, నసుయిన్ ఎస్ యూ ఐ శివ శేఖర్ ముదిరాజ్ కల్యాణ్ యాదవ్, శ్రీశైలం,పురుషోత్తం శ్రీకాంత్ రెడ్డి,



విప్లవ రెడ్డి,జగదీష్ చింతకింది రంజిత్ కౌషిక్ శ్రావణ్ కురుమ అంజి,చారి అశోక్ సతీష కుమార్ సత్యనారాయణ, మహేష్,అరవింద్ చిన్న, నాయిం, సైదులు అరుణ సుశీల రవళి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కాశ్మీర్ నుండి కన్యాకుమారి 'కే 2 కే' సైకిల్ రైడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 24 : హైదరాబాద్ సైకిలిస్ట్ గ్రూప్ వ్యవస్థాపకుడు రవీందర్ నందనూరి ఆధ్వర్యంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 3700 కిలోమీటర్లు.. 12 మంది రైడర్లతో.. 23 రోజులు రెండవ సారి చేపడుతున్న కే 2 కే సైకిల్ రైడ్ ను గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నివాసం వద్ద జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే హైదరాబాద్ ను "సైక్లింగ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా"గా నిలపాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతున్న హైదరాబాద్ సైకిలిస్ట్ గ్రూపు రాబోయే రోజుల్లో మరెన్నో సాధించాలన్నారు. అందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సైక్లిస్ట్ గ్రూపులు కే 2 కే రైడ్ ను చూసి ముందుకు రావాలన్నారు. అన్ని రాష్ట్రాల సైకిలిస్ట్ లు కూడా ఈ విధంగానే సైక్లింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు, రవీందర్ నందనూరి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే సహకారంతో 2700 కిలోమీటర్ల రైడ్ ను దిగ్విజయంగా పూర్తి చేశామని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సారి కూడ ఎమ్మెల్యే సహకారంతో అంతే ఉత్సాహంతో పూర్తి చేయనున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ గడిల, భీమ్ సింగ్, తేజేశ్వర్, రిత్విక్ మెల్వాని, రైడర్లు బృంద, ఉమామహేశ్, శివ్, జనార్ధన్, అలెగ్జాండర్, సుబ్బయ్య, అచ్యుత్, అనిల్, చైత్ర, భవేశ్, హృషి రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.






## విజ్ఞాన యాత్రకు అమనగల్ మార్కెట్ కమిటీ బృందం నాలపూరం శ్రీనివాస్ రెడ్డి. తోట గిరి యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మార్కెట్ కమిటీ బృందం విజ్ఞాన యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి మార్కెట్ యార్డ్ ను మరియు గుంటూరు మార్కెట్ యార్డ్ తదితర మార్కెట్ యాడ్ లను సందర్శించి బెల్లం ధాన్యం రైతులు నుంచి ఏ విధంగా వస్తుందని వివరాలు అడిగి తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, డైరెక్టర్లు సురమాళ్ళ సుభాష్.శేఖర్, రమేష్ నాయక్.నిరంజన్, మాడుగుల్ పి ఎ సి ఎస్ చైర్మన్ తిరుమల రెడ్డి, లయకలి, ట్రేడర్ కాసుల కృష్ణయ్య, సూపర్వైజర్ శ్రీశైలం, అగ్రికల్చర్ ఏడి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం నియోజకవర్గ తెరాసా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం తెరాసా పార్టీ కార్యకర్తల సమావేశం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో నిర్వహించారు భారీగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు 2024 లో జరిగే ఎన్నికలే ప్రధాన ఎజెండాగా భావించి కార్యకర్తలకు దశా దిశా నిర్దేశించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంత్రిగారు మాట్లాడుతూ కిందిస్థాయి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి విడమర్చి తెలుపవలసిందిగా టిఆర్ఎస్ పార్టీ పట్టుకొమ్మలు కార్యకర్తలు పార్టీకి అండ దండ అని కొనియాడారు రాబోయే రోజుల్లో ప్రతి గ్రామాలలో అన్ని సంఘాలను అభివృద్ధిపరిచి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఉత్తేజపరిచారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి కొత్త మనోహర్ రెడ్డి మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కపాటి పాండురంగారెడ్డి అరవింద్ శర్మ మహేశ్వరం నియోజకవర్గం తెరాస నాయకులు మరియు బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అర్కలా కామేష్ రెడ్డి ఆర్.కె.పురం డివిజన్ అధ్యక్షులు నాగేష్ సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు



మహేందర్ యాదవ్ జన్పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య మహేశ్వరం మండల అధ్యక్షులు శీను నాయక్ కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ మరియు కార్పొరేటర్లు, ఎంపీటీసీలు సర్పంచులు కౌన్సిలర్లు వార్డు సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 40వ వార్డ్ కౌన్సిలర్ షేక్.తాహేర్ పాషా అధ్యక్షతన వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 24 : సూర్యాపేట పట్టణం లోని 40వ వార్డ్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో 40వ వార్డ్ కౌన్సిలర్ షేక్.తాహేర్ పాషా అధ్యక్షతన వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు దాని ఆవశ్యకత మరియు బాధ్యత ఐసీపీఎస్ కార్యక్రమాలు, అనాధ బాలలు బాలల సంక్షేమ కమిటీ, బాలల దత్తత విధానం, బాలల సమస్యలు బాల కార్మికుల రక్షణ చర్యలు, బాల్య వివాహాలు, అధికారుల బాధ్యతలు, చైల్డ్ హెల్ప్ లైన్1098 బాలలపై వేధింపులు మొదలైన బాలలకు సంబంధించిన అంశాలు మరియు బాలల చట్టాలు గురించి వార్డ్ కౌన్సిలర్ మరియు వారి కమిటీ సభ్యులు అందరూ కలిసి చర్చించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ, ఏఎన్ఎం షేక్ నేహా పొదుపు సంఘల సభ్యులు-ఎల్లమ్మ, సలీమా మీరాభి బాలల తల్లితండ్రులు ఎస్ ఉపేందర్, లక్ష్మీనారాయణ, ఆశా సీత,ఏరియా పెద్దలు ఏ విజయ్ ఎస్.సుధాకర్, జి కృష్ణమ నాయుడు యువజన సంఘం సభ్యులు- వై. సాయి స్వచ్ఛంద సేవా సభ్యులు- టి హనుమంతు. పాఠశాల కరస్పాండెట్- ఎన్ నరేందర్ ఏ డబ్ల్యు టి లు కవిత,సావిత్రి ఆండాలు, బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్- వివి శ్రీలక్ష్మి మరియు చైల్డ్ లైన్ మెంబర్ కిరణ్ కుమార్, పాల్గొన్నారు.



## డివిజన్ తెరాస నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్ కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 24 : 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో డివిజన్ తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, డివిజన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులతో సమావేశం అవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతున్నది కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మీ కాలనీ పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేయించాలని అన్నారు, అలాగే ఓటర్ కార్డులో మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే వాటిని కూడా సవరణ కొరకు దరఖాస్తు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం, ఓటు హక్కుకు యువత దూరమైతే ప్రజాస్వామ్యానికి సరైన న్యాయం జరగదు కాబట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుని వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, డివిజన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# హమాలిలకు వెల్ఫేర్‌ను ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మొహమ్మద్ బిన్ సయ్యిద్ నగర్ (జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్) పిచ్చిమట్టల పెంటయ్య ప్రాంగణంలో ఆ సంఘం రాష్ట్ర 3వ మహాసభలు నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, కోశాధికారి వంగూరి రాములు తో కలిసి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్నారని వీరికి సమగ్ర చట్టం చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవనిర్మాణ కార్మికుల మాదిరిగానే హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి గాను సెస్ నిధులు సమకూర్చాలని కోరారు. బడ్జెట్లో నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వహిస్తుందని ఆరోపించారు. సంక్షేమ బోర్డు ద్వారా హమాలీ కార్మికులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తుందని కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని విమర్శించారు. ఆ విధానాల వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని కనీస వేతన అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. వలస కార్మికులు దుర్భర పరిస్థితి గడుపుతున్నారని, వలస కార్మికుల చట్టం అమలు చేయాలని కోరారు. ఐదు సంవత్సరాలకొసారి చట్టం రీ షెడ్యూల్ చేయాలని కోరారు. హమాలి కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రమాద ఆరోగ్య బీమాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లలో రెండు లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారని వారికి హమాలి చార్జీలు




ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. డి ఆర్ డి ఏ పరిధిలో కార్మికులకు ఇన్సూరెన్స్ సంపూర్ణంగా కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. సివిల్ సప్లై గోదాములలో పనిచేసే కార్మికులకు వేతనాలు పెంచాలని, మార్కెట్ యార్డులు వృధాగా ఉండకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మిక చట్టాలు కాపాడుకోవడానికి వచ్చే సంవత్సరం ఏప్రిల్లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హమాలీ కార్మికుల నుండి సంవత్సరానికి 37 వేల కోట్ల రూపాయలు ఆధారం వస్తుందని ప్రభుత్వం వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఎర్ర శ్రీకాంత్, యు శ్రీనివాస్, తిరుపతి రామ్మూర్తి, బి రాములు అధ్యక్షత వహించిన ఈ మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, ఎలక్ట్రిసిటీ స్టోర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కత్తులు యాదగిరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై. సోమన్న, ట్రాన్స్పోర్ట్ హమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కస్తూరి ఫౌండేషన్ కృషి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మౌలిక వసతులు కల్పన కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సామాజిక సేవా సంస్థ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ అందిస్తున్న సంస్థ. ఈ విద్యా సంవత్సరంలో అంగన్వాడి విద్యపై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఊట్లపల్లి, ఆళ్లగడప, అన్నారం, హై స్కూల్ లలో, ప్రాథమిక పాఠశాల అన్నారం లోని 350 మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య ,మెండె వెంకట్ స్టడీ కిట్లు, పాఠశాలలకు జాతీయ నాయకుల చిత్ర పటాలు, ఆట వస్తువులు, మైక్ సెట్ ఉపాధ్యాయులకు జూటు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడిపాటి కోటయ్యమాట్లాడుతూ పేదవారు విద్యకు దూరమైనప్పుడు విద్యయే పేదవారి చెంతకు అనే లక్ష్యంతో కస్తూరి ఫౌండేషన్ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా బాలికలను దృష్టి అందుంచుకొని బాలికలకు సంబంధించినటువంటి వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని దానిలో భాగంగా బాలికల కు శానిటరీ నాప్కిన్స్, జూట్ బ్యాగ్ లు




అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మెండె వెంకట్, వీరనారయణ , మహేష్,నవీన్, చిన్న నవీన్, జహంగీర్ ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర ప్రసాద్, యం.తిరుపతి. మాలి సైదులు ఉపాధ్యాయులు శ్రీనివాస్ , వేంకటయ్య, రమణాచారి, వెంకట రత్నం, లక్ష్మీ, ఉస్మాన్, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

## తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామం లో అనారోగ్యంతో మరణించిన గుర్రం కళమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,వార్డు మెంబర్ భుజంగం, రాఘవ రెడ్డి,జంగయ్య, కొండల్, నర్సింహారెడ్డి, కృష్ణయ్య, ఆమనగల్లు మున్సిపాలిటీ టిఆర్ఎస్ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్ ,వరికుప్పల రాజశేఖర్, సుమన్ నాయక్, వినోద్ నాయక్, గిరి ,గణేష్,చింటూ తదితరులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

## ది మిషన్ ఉచిత శిక్షణతో ఉద్యోగాలు పొందడం సంతోషం

## జ్ఞానాన్ని పంచడంతోనే నిజమైన సార్థకత.. ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 24/11 : తెలకపల్లి విద్య ద్వారానే ఆర్థిక అభివృద్ధి అంతరాలు లేని సమాజం సాధ్యమని ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు గురువారం మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ విద్యాసంస్థకు చేరుకున్న వారు ది మిషన్ ఏడవ వార్షికోత్సవ కార్యక్రమం విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ తాను ది మిషన్ కార్యక్రమం ద్వారా గత ఏడు సంవత్సరాల నుంచి ఎన్నో వేల మంది నిరుద్యోగలకు ఉచిత శిక్షణ ఇవ్వడం వారు ఉపాధి అవకాశాలు పొందడం ఎంతో సంతోషించదగిన విషయమని మరింత మందికి తమ సేవలను కొనసాగిస్తామని అన్నారు ప్రతి ఒక్కరూ తమకున్న జ్ఞానాన్ని పదిమందికి పంచడం ద్వారా నిజమైన స్వార్థకత ఏర్పడుతుందని సూచించారు అనంతరం విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజేందర్ రెడ్డి విద్యాసంస్థ నిర్వాహకులు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డితో పాటు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏం ప్రకాష్ రెడ్డి, సందీప్ కుమార్ ,అధ్యాపకులు టి చంద్రకళ, ఎం శ్వేత పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ (టి ఆర్ ఎస్) పార్టీ అభివృద్ధి పథకాలు

## ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ (టిఆర్ఎస్) పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు ఎన్నో అమలుపరుస్తూ ఎన్నో విధాలుగా రాష్ట్రాన్ని ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు



ఉండేలా చేస్తున్న సీఎం కెసిఆర్ కి కృతజ్ఞతలు అదేవిధంగా పేద ప్రజలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందాలన్న సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా వేగంగా అడుగులు వేస్తున్న తెలంగాణ రాష్ట్రం. ఓవైపు దవాఖానలను పటిష్ఠం చేస్తూ, మరోవైపు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నది అని ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ తెలిపారు

# మానవత్వం చాటుకున్న కుమార్

## ప్రముఖ సంఘ సేవకులు మెగా అభిమాని గాలిపెల్లి కుమార్ ను అభినందించిన పలువురు నాయకులు

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన సంఘసేవకులు గాలిపేల్లి కుమార్ మానవత్వాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెలితే కరీంనగర్ నుండి జగిత్యాల కి వెళ్ళటానికి బస్సులో ఎక్కి సీట్లో కూర్చుందమని వెళ్లగా పర్సు కనపడింది. పర్సులో చాలా డబ్బులు ఉన్నాయని గ్రహించి,కుమార్ ఎవరో పర్సు



పోగొట్టుకున్నారు. వారికి ఎదో విదంగా అందించాలని ఆ బస్సు కండక్టర్ కు ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. కుమార్ అంతటితో ఆగకుండా వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేయగా బాధితులు కుమార్ కు ఫోన్ చేయగా వారితో కాల్ మాట్లాడి నేను బస్ కండక్టర్ కు ఇచ్చాను అని చెప్పగా,కరీంనగర్ నుండి జగిత్యాల కు వెళ్లే బస్ కండక్టర్ ను అడగగా బస్సులో ఒక ఆయనకు పార్సు దొరికింది నాకు ఇచ్చాడు ఆయన మంచి మనసు కాబట్టి మాకు ఇచ్చాడు,కాబట్టి మేము మీకు ఇస్తున్నాం అని కండక్టర్ చెప్పాడు.అనునిత్యం ఆపదలో ఆదుకుంటూ ప్రజా సేవ చేస్తున్న ఆపద్బాంధవుడు కుమార్ ను బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ ,ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు సమస్యలపై ధర్నా కాంగ్రెస్ పార్టీ

## తలకొండపల్లి మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ కాంగ్రెస్ పార్టీ

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లో తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మరియు ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం



ఎదుట రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి పోస్టల్ రద్దు రైతు బీమా రైతు రుణమాఫీ గిట్టుబాటు ధర ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేయాలని భారీ సంఖ్యలో నాయకులతో కలిసి రైతు సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం నయాబ్ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి తీపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు రాములు వెంకటయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ సుదర్శన్ రెడ్డి విష్ణు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ రమేష్ వెంకటేష్ గోపాల్ రమేష్ శివ సాయినాథ్ శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య గణేష్ శ్రీను శివ నరేందర్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మమ్మద్ హమీద్ మృతదేహానికి పూలమాలలు వేసిన బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్తా మిర్రర్ : నారాయణపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సమీద్ మృత దేహానికి నివాళు లర్పించి పూలమాలలు వేసి వారి ఆత్మ శాంతించాలని కోరుకున బిజెపి నేత ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో ఎండి నహీమ్ షరీఫ్ సంఘశెట్టి లక్ష్మీనారాయణ రాసాల వెంకటేష్ భూపని బలరాం గూడూరు మంజునాథ్ రెడ్డి మారసాని సాయి తదితరులు పాల్గొన్నారు




# యువత సామజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలి

## పాపిశెట్టి రాము ప్రజాసేవకుడు.. సుమన్ నాయక్ జిఎస్ఆర్ యువ నాయకులు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం నెహ్రూ యువకేంద్ర రంగారెడ్డి జిల్లా వాలంటీర్ పాత్లావత్ సుమన్ నాయక్ ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర నూతన వాలంటీర్ నమోదు కార్యక్రమం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యకమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆమనగల్లు లయిన్స్ క్లబ్ ఉప అధ్యక్షులు, సామాజిక వేత పాపిశెట్టి రాము మాట్లాడుతూ యువత సామజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలి,కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ ,అధ్యాపకులు కృష్ణయ్య,మధు, శేఖర్, యువనాయకుడు హాఫిజ్, వినోద్, అభి, కళ్యాణ్, రాజు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఆంజనేయస్వామి పూజా కార్య క్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణ పూర్ గ్రామంలో శ్రీను నాయక్ నిర్వహించిన హనుమాన్ పూజకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ , పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఆమనగల్లు మున్సిపాలిటీ టిఆర్ఎస్ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్ ,వరికుప్పల రాజశేఖర్, సుమన్ నాయక్, వినోద్ నాయక్, గిరి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు

# సాయిబాబా ఆలయంలో అన్నదానం ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 24 : 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అనంతరం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వాసుదేవరావు, సిహెచ్ భాస్కర్, అగ్రవాసు, సంగమేష్, రాములుగౌడ్, అర్వరవి, కటికరవి, వాలి నాగేశ్వరరావు, సతీష్, రాజ్యలక్ష్మి, స్వప్న, సురేఖ,ప్రీతి, పద్మ, లక్ష్మీ, అశ్విని, లక్ష్మమ్మ, కళ, సుజాత పాల్గొన్నారు.





# కల్వకుర్తి శివాలయం అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను ఇస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు 5 లక్షల గాను గతంలో ఒక లక్ష రూపాయలు ఇవ్వడంతో పాటు ప్రస్తుతం మరొక లక్ష రూపాయల చెక్కును ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది, కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ నుండి విద్య,వైద్యం, ఉపాధి తో పాటు ఆలయాలు,మసీదులు,చర్చి లకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఫౌండేషన్ నుండి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తర్నికల్ ఎంపీటీసీ సభ్యులు పవన్ కుమార్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాసుల రమేష్ యాదవ్,కృష్ణయ్య,మాధవ రెడ్డి,కరెంటు రాజు,రాఘవేందర్, రాకేష్,మహేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్,రమేష్ నాయక్,చంద్ర శేఖర్,రమేష్ గౌడ్,హసన్, కొండల్ యాదవ్,జగన్,షఫీ,శేఖర్,రంజిత్ రెడ్డి,శివకృష్ణ,శ్రీను నాయక్, రాహుల్,మహేష్,భాస్కర్ రాథోడ్,కాలనీవాసులు హాజరయ్యారు



## కామళ్ల రమేష్ మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో కామళ్ల రమేష్ ఆకస్మికంగా మృతి చెందిన.విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి వారి మృతదేహానికి పూలమల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్. వడ్డే రాజశేఖర్. మీడియా కన్వీనర్ వడ్డేమోని శివకుమార్. జి ఎస్ ఆర్ యువసేన నాయకులు సుమన్ నాయక్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమంలో రెండో ర్యాంకుగా నిలిచిన ఆమనగల్ మున్సిపాలిటీ

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి లో స్వచ్ఛ సర్వేక్షన్ 20 22 అభ్యర్థులలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే అవార్డుల్లో భాగంగా 25వేల 50 వేల చొప్పున మున్సిపాలిటీలో పోస్టర్ మూవింగ్ సిటీ కేటగిరీలో ఆమనగల్ మున్సిపాలిటీ రెండో ర్యాంకు రావడం జరిగింది ఇట్టి ర్యాంకు ఆలిండియా భారతదేశంలో దక్కినది కావున ఇట్టి ర్యాంకు పొందడానికి సహకరించిన మున్సిపాలిటీ కమిషనర్ శ్యాంసుందర్ నీ సన్మానించిన ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్. వైస్ చైర్మన్ దుర్గయ్య కౌన్సిలర్స్ కోపరేషన్ సభ్యులు కౌన్సిలర్లు పారిశుద్ధ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కి ధన్యవాదాలు తెలిపారు ఇదేవిధంగా ఇకముందు కూడా కొనసాగించి మున్సిపాలిటీని అభివృద్ధి పథకంలో నడపాలని చైర్మన్ రాంపాల్ నాయక్ కోరారు




## ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయండి

### చాపల శ్రీనివాసులు సిపిఐ మండల కార్యదర్శి

మునుగోడు.వార్త మిర్రర్ : నవంబరు 27, 28, 29 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాసులు పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాయడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు 44చట్టాలున్న కార్మిక చట్టాలను కుదిస్తూ 4, కోడ్లుగా విభజిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి. బిఎస్ఎన్ఎల్ రైల్వే బొగ్గు గని వివిధ సంస్థలని కార్పొరేటర్ శక్తులకు ఆదాని అంబానీలకు చౌకబారుగా కట్టబెడుతూ కార్మికుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునే విధంగా మహాసభలలో నిర్ణయాలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య అధ్యక్షులు దుబ్బ వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈద యాదయ్య దొమ్మాటి గిరి భీమనపల్లి స్వామి మేకల కృష్ణయ్య దొమ్మాటి వెంకన్న మద్ది అంజయ్య కేశగొని మల్లేశ చిరంజీవి బోయపర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు




## అక్రమంగా విద్యార్థుల వసూలు చేస్తున్న ఫీజుల అరికట్టాలని ఏ బి వి పీ డిమాండ్

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ నగర కార్యదర్శి ఎల్లమల్ల గోపీచంద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేట్ కళాశాలలో పరీక్ష ఫీజు ప్రభుత్వానికి విరుద్ధంగా అక్రమంగా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్నటువంటి పలు కళాశాలల లో ప్రభుత్వ కళాశాలలో పరీక్ష రుసుము సిఈసి %ಡ% హెచ్ఈ సీ వాళ్లకు 500 రూపాయలు బైపిసి ఎంపీసీ వాళ్లకు 710 రూపాయలు తీసుకుంటున్నారు ప్రైవేట్ కళాశాలలో 1200 %ಡ% 1500 ఒకేషనల్ కళాశాలలో 3000 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నటువంటి దృష్టి దేవరకొండ కళాశాలలో దోపిడీ చేస్తున్నారు దీనిని అరికట్టాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు చేపడతారని హెచ్చరిచ్చరు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అజయ్ శివ ఆకాష్ మహేష్ లక్ష్మణ్ శివ పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే హామీలన్నీ నీటిపై రాతలే.. వంగ మధుసూదన్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా ఫలితమే ఎల్బీనగర్ నియోజకవర్గం లో రిజిస్ట్రేషన్ యు.ఎల్.సి సమస్య పరిష్కారమైందని బిజెపి ఎల్బీనగర్ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు ఈరోజు ఉదయం చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మన్ ఘాట్ నివాసంలో గడ్డిన్నారం వనస్థలిపురం కార్పొరేటర్లు ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రితం జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికల్లో మంత్రులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి గ్రీన్ పార్క్ కాలనీ ఎఫ్టిఎల్ సమస్య బియన్ రెడ్డి నగర్ రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి 11 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు గెలుపొందిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని తిరిగి ఎమ్మెల్యే ఎలక్షన్ లప్పుడు ఎంపీ ఎలక్షన్లప్పుడు రెండు సంవత్సరాల క్రితం జరిగిన కార్పొరేటర్ ఎలక్షన్ లప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మునుగోడు ఉప ఎన్నిక రావటంతోనే రిజిస్ట్రేషన్ పరిష్కరిస్తానన్నట్టు ఉటా ఉట్టిన ఎన్నికలకు ఒకరోజు ముందు ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి మంత్రి కేటీఆర్ జీవో కాపీని జారీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అన్ని సంవత్సరాలు లేని ప్రేమ మునుగోడు ఎన్నికలపై వచ్చిందని ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమారు 28 వేల మంది మునుగోడు నియోజకవర్గ ఓటర్లు ఉండటంతోనే దీనికి కారణమన్నారు జీవో రావడానికి కారణం ముమ్మాటికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ఆయన అన్నారు స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ కు సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పనులు శంకుస్థాపన చేస్తున్నారని బయట మాత్రం సమాచారం ఇచ్చిన రావటం లేదని చెప్పడం సరైంది కాదన్నారు తనకు ఒక రోజు ముందు రాత్రి అధికార పార్టీకి చెందిన ఒకరు శంకుస్థాపనలు ఉన్నాయని మెసేజ్ పెట్టడంతో తెలిసిందని అట్టి విషయం జలమండలి అధికారులకు అందించిన తనకు తెలియదని ఇప్పుడే సమాచారం ఇస్తామని వారు తెలిపారు అన్నారు.తాను జిహెచ్ఎంసి అధికారులతో ఒత్తిడి



తెచ్చి నిధులు మంజూరు చేయిస్తే తాను చేయించానని చెప్పుకోవడం సరైనది కాదన్నారు రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారమైందని కాలనీలో డబ్బులు వసూలు చేసి ఎమ్మెల్యేకు సన్మానాలు చేస్తున్నారు తప్ప ప్రేమతో కాదన్నారు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికార పార్టీలో చేరే ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చని పార్టీలో చేరుతున్నానని చెప్పి ప్రజలను మోసం మోసగించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం తో పాటు మహేశ్వరం నియోజకవర్గం లో కబ్జాల గురించి చేస్తున్నారని ఆయన ఆరోపించారు వీటన్నిటిపై చర్చకు మేం సిద్ధం ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నార అని ఆయన సవాల్ చేశారు.

# ప్రభుత్వం గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 24 : తెలంగాణ రాష్ట్ర గౌడ గీతా కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం మెట్పల్లి పట్టణంలోని బస్ డిపో చౌరస్తా నుండి పాదయాత్రగా వెళ్లి,తమ హక్కుల కై పోరాటం చేస్తూ ప్రభుత్వ హామీలను వెంటనే నెరవేర్చాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్ నందు భారీ సభ ఏర్పాటు చేసి గౌడ కులస్తులందరితో పొన్నం తిరుపతి గౌడ్ తెలంగాణ గౌడ గీత కార్మిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్యఅతిథిగా కాసారపు మల్లేశం గౌడ్ రిటైర్డ్ జడ్జి జగిత్యాల హాజరైనారు. ఈ సభలో పలువురు మాట్లాడుతూ మేము గౌడ కులస్తులం గీతా కార్మిక వృత్తి చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాం అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మా గీత కార్మికులకు ఇచ్చినటువంటి హామీలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కావున ప్రభుత్వం గౌడ కులస్తులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు బీమా తరహాలోని గీత కార్మికులకు కూడా ప్రత్యేక భీమా కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి మృతి చెందిన గీతకార్మికులకు ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. అంతేకాకుండా ఆ కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. గీతా కార్మికుల జీవనోపాధిని చిన్నాభిన్నం చేస్తున్న చీప్ లిక్కర్ ను వెంటనే బంద్ చేయాలన్నారు. రాష్ట్రంలో వైన్స్ ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ఎక్కువగా గౌడ కులస్తుల మందరం కలిసి ప్రభుత్వానికి కావలసిన ఆదాయాన్ని సమకూరుస్తామన్నారు. భూమిలేని గీతా కార్మిక కుటుంబానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. ప్రతి గీత కార్మికునికి ప్రభుత్వం ఇస్తామన్న ద్విచక్ర వాహనం ఇవ్వాలన్నారు. నీరా డిపోలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి అన్నారు. గౌడ గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నమనేని శ్రీనివాసరావు, కాటిపల్లి శ్రీనివాస్, చెర్లపల్లి సుఖేందర్ గౌడ్, గడ్డం వెంకటేష్ గౌడ్, గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, పెరుమాండ్ల సత్యం గౌడ్, గుగ్గిళ్ళ రవి గౌడ్, పోతుగంటి శంకర్ గౌడ్, సుధా వేణి భూమయ్య గౌడ్, గుగ్గిళ్ళ లక్ష్మీ నర్సయ్య గౌడ్, యాగండ్ల రమేష్ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, శంకర్ గౌడ్, మోత్కూరి కిషన్ గౌడ్, గౌడ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వాక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడుతాం

### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 24 : కోరుట్ల నవంబరు 24, వక్ఫ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హెచ్చరించారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మినీ ట్యాంక్ బాండ్ వద్ద ఉన్న సర్వే నంబర్ 1412,1409, లో 2 ఎకరాల 19 గుంటల వక్ఫ బోర్డు స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకున్నట్లు అందరికీ తెలిసిన విషయమే. ఈ మేరకు కోరుట్ల వక్ఫ్ బోర్డ్ భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్ నయీమ్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆక్రమణ కు గురైన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పట్టణ ప్రజలు, అధికారులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల జోలికొస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. వక్ఫ్ ఆస్తులు అల్లా పేరిట పూర్వం చక్రవర్తులు, రాజులు, నవాబులు దానం ఇచ్చిన భూములు, పేద ముస్లింల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు ధార్మిక కార్యక్రమాల నిర్వహణ కొరకు ఈ భూములపై వచ్చే ఆదాయం వాడాలి అని, దాతలు ఇచ్చిన ఈ భూముల్ని అమ్మే అధికారం వక్ఫ్ బోర్డ్ కు సైతం లేదని, కొందరు ముతవల్లీలు సైతం వక్ఫ్ ఆస్తులు అక్రమ వ్యాపారానికి, కబ్జాలకు సహకరిస్తున్నారని, కోట్లాది రూపాయల వక్ఫ్ భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కి అన్యక్రాంతంఅవుతున్నాయని ఇలాంటి భూములను కాపాడవలసిన బాధ్యత మన అందరిదీ అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆర్డిఓ వినోద్ కుమార్, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, ఎస్సై చిర్రా సతీష్ కుమార్, దరిశెట్టి రాజేష్, ఈద్గా కమిటీ అధ్యక్షుడు అస్రార్,జిల్లా వక్ఫ్ డైరెక్టర్ నాజియా మోసిన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడ్ల మనోహర్, సర్పంచ్ రాధా సందయ్య, కౌన్సిలర్ సాబీర్ అలీ, సజ్జు, రహీం, కమిటీ సభ్యులు ఏ ఏ ఖయ్యుం, నజిబుద్దిన్, ఖలిఖ్, మొహమ్మద్ వసీం, ఆర్ ఆర్ రఫీ ఉద్దీన్, ఇలియాస్ ఖాన్, అన్వర్ సిద్దికి, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల గుండెల్లో కోలువైన దైవం సీఎం కేసీఆర్

**నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం లక్ష్యం**

**ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడం ప్రభుత్వం లక్ష్యం**

**రైతులను కడుపులో పెట్టి కాపాడుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్**

**దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**





దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ : రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం... తెలంగాణ రైతాన్న కళ్లల్లో అనందం నింపుతూ వారిని రాజులుగా మారుస్తున్న సిఎం కేసీఆర్ అన్నదాత నా గుండెల్లో కొలువైన దైవమని దేవరకొండ శాసన సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం కొండబీమనపల్లి చెరువు నీటిని,పర్వతాలు చెరువు నీటిని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం లక్ష్యం అని ఆయన అన్నారు.ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడం ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు.సాగు,తాగు నీరుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన తెలిపారు.సమైక్య రాష్ట్ర పాలనలో రైతులను పట్టించుకున్న వారే లేరని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మనసున్న మారాజు సిఎం కేసీఆర్ రైతుల సంక్షేమమే తమ ప్రధాన ఎజెండాగా పరిపాలన ప్రారంభించారని అన్నారు. రైతులకు ఉచితంగా ఇరవై నాలుగు గంటల కరెంటు, రైతు బంధు పథకం ద్వారా ఉచితంగా పెట్టిబడి సహాయం, సకాలంలో ఎరువుల పంపిణీ చేసి రైతన్నలకు కోడంతా అండగా నిలుస్తున్నరన్నారు అని ఆయన తెలిపారు. రైతు మరణిస్తే ఆ కుటుంబ?నికి ఆసరా నిలిచేందుకు రైతు భీమా పథకం ద్వారా 5 లక్షల సహాయం అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు వితంతువులకు గౌరవంగా జీవించేలా నెలకు రెండువేల రూపాయల ఆసరా పింఛన్ అందిస్తున్నది సిఎం కేసీఆర్ అని ఆయన తెలిపారు. కేంద్రంలో బిజేపి ప్రభుత్వం రైతులను, సామాన్య ప్రజలను అరిగోస పెడుతున్నారని.. గ్యాస్ ధరలు డిజిల్ పెట్రోల్ ధరలు పెంచి ప్రజలను కష్టాలు పెడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెరిగిన ధరల తగ్గించాలని కేంద్రంతో కోట్లాడుతున్నరన్నారు. రైతులు పండించిన పంటను కేంద్రం కోనుగోలు చేయకపోతే సిఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఎర్పాటు చేసి రైతులు పండించి ప్రతి గింజను కోనుగోలు చేసిన రైతు పక్షపాతి కేసీఆర్ ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు ప్రభుత్వంలో కరెంట్ కోతలతో రైతులు సతమతమై, పొలాల దగ్గరనే పడుకునే వాళ్లని, ఆ సమయంలో విషపురుగుల కాటుకు ఎంతో మంది ప్రాణాలను కోల్పోగా.. బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయని సీఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధితో, సంక్షేమంలో ముందుకు దూసుకెళ్తుంటే, కేంద్రప్రభుత్వం మాత్రం నిత్యావసర ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డి విరుస్తుందన్నారు. అభివృద్ధి అంటే ధరలు పెంచడం కాదని కేంద్రప్రభుత్వం గుర్తెరగలని సూచించారు. ఇవేమి పట్టి పట్టనట్టుగా బిజేపి నాయకులు పట్టణాలు, గ్రామాల్లో తిరుగుతూ.. ప్రజల్లో విషాన్ని నింపే ప్రయత్నం చేస్తుందని ఆక్రోశించారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా బిజేపి పాలిత రాష్ట్రాల్లో సీఎం కేసిఆర్ గారి సంక్షేమ పథకాలు ఏ ఒక్కట్కెన అమలవుతున్నాయని ప్రశ్నించారు. గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బిజేపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, అదేవిధంగా విషపూరిత ప్రచారాలను నిలిపివేయాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. మన కోసం అలోచించే మన నాయకులు కేసీఆర్ గారికి మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,కమిషనర్ వెంకటయ్య,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్,పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్,ముడవత్ జయప్రకాష్ నారాయణ,కడరీ తీర్పతయ్య,టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,ముహమ్మద్ తౌఫిక్ ఖాద్రీ,ఇలియస్,జింకల లింగయ్య,యాదయ్య,రమావత్ లాలు నాయక్,సర్పంచ్ శివయ్య, హన్మంత్,నర్సింహ,నీటి పారుదల శాఖ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి మృతి బాధాకరం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణానికి చెందిన సముద్రాల యాదగిరి మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో యాదగిరి మృత దేహానికి పూల మాల వేసి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, టిఆర్ఎస్వీ నియోజ కవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,నల్లగసు సత్యనారాయణ,బొడ్డికురా మహాలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన కొంపల్లి నూతన కమిషనర్ శ్రీహరి, పాలకవర్గం

కొంపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న కె. శ్రీహరి గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి సన్మానించారు, ఈ కార్యక్రమంలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, డీఈ చిరంజీవులు, ఏఈ ప్రవీణ్, దూలపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు చింతల రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, బీఆర్ఎస్ పార్టీ కొంపల్లి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, వినోద్, ప్రవీణ్,కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



## 125 డివిజన్ టిఆర్ఎస్ యువ నాయకుడు శంకర్ ఘనంగా జన్మదిన వేడుకలు

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 23 : బుధవారం 125 డివిజన్ గాజులరామారం టిఆర్ఎస్ యువ నాయకుడు శంకర్ జన్మదినం సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేసిన 125 డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి. విజయ్ రామ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అజయ్, ప్రసాద్ గుప్తా, నయీం, సుంకరి శివ ముదిరాజ్, విజయ్ కుమార్, జాఫర్ ఖాన్, రవికిరణ్, సుమన్, లోకేశ్ పాల్గొన్నారు.

## టీఎస్ యు టి ఎఫ్ డిండి మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం




డిండి నవంబర్ 24 వార్త మిర్రర్ : టీఎస్ యు టి ఎఫ్ డిండి మండల మహాసభలు జడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి యందు తేది:23.11.2022 బుధవారంనాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ఉపాధ్యాయుల మీద అధిక భారం పడుతుందని, ముందుగా పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని అలాగే మౌలిక వసతులు కల్పించి,పారిశుద్ధ కార్మికులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.తర్వాత మండల నూతన కమిటీని ఎన్నికల అధికారి ఎల్.సత్యనారాయణ, ఎన్నికల పరిశీలకులు గిరి.యాదయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి ఎస్ యు టి ఎఫ్ డిండి మండల అధ్యక్షులుగా జి.రామారావు, ఉపాధ్యక్షులుగా కె.జయరాజు,ఎం.సుజాత ప్రధాన కార్యదర్శిగా ఎన్.పవన్ కోశాధికారిగా వి.శ్రీనయ్య మహిళా కన్వీనర్ గా ఉషారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొని మండల మహాసభలను విజయవంతం చేశారు.



## ధరణి పోర్టల్ ను రద్దు చేయాలి

చింతపల్లి నవంబర్ 24 వార్త మిర్రర్ : భూ సమస్యల పరిష్కరం కోసం ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని యూవజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు నేడు రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని. పొడు భూముల సమస్యలు పరిష్కరించాలని చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్.వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్. బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు శ్రీనివాస్ యాదవ్.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి. జిల్లా కార్యదర్శి వెంకటయ్య.మాజీ ఎంపీపీ రవి. మాజీ జడ్పీటీసీ హరి నాయక్.కో ఆప్షన్ సభ్యులు జహంగీర్. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నరేందర్ రెడ్డి. నేతలు నాగ భూషణ్. ఖలీల్ బేగ్. ఎంపీటీలు దొతిరెడ్డి. సదానందం .వసంత్. సక్రు నాయక్. నర్సింహ. శ్రీనివాస్. శ్రీధర్ పాల్గొన్నారు

## పోడు భూముల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలి : ఎంపీపీ పార్వతీ చందు నాయక్

చందంపేట నవంబర్ 24 వార్త మిర్రర్ : చందంపేట మండలం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ నాగేశ్వర్ నాయక్ అధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ధరణి లో లోపాలను సవరించి రైతులకు న్యాయం చేయాలని ఎంపీపీ పార్వతి చందు నాయక్ డిమాండ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసినరు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నేనవత్ లచ్చిరామ్ నాయక్ కో ఆప్షన్ మెంబర్ ఎండీ.సాదిక్ ,ఎంపీటీసీ నోముల మలయ్య,మాజీ సర్పంచ్ బాధ్య నాయక్,రాములు నాయక్ ,మన్మథ రెడ్డి, ఎంపీటీసీలు మంజుల మోతీ లాల్ నాయక్ ,రామకృష్ణ రెడ్డి గారు,మెండు పుల్లయ్య, మకట్ లాల్ నాయక్,సూర్య నాయక్, వెంకటయ్య ,గుంటేటి శ్రీధర్,బాను,గిరి,కెస్య నాయక్, జాలందర్ ,చంద్రు నాయక్,వెంకట్ రెడ్డి, గణేష్,గోవిందు,శ్రీరాములు , తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయలని పిలుపు



దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం పడమటిపల్లిలో జరిగిన నియోజకవర్గ 8వ, మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ పిలుపు...డిసెంబర్ 9,10 తేదీల్లో పీర్జాదిగూడ,మేడ్చల్-హైదరాబాద్ జిల్లాలో జరిగే తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని గీత పరవారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ పిలుపు నిచ్చారు.గీత పని వారల సంఘం దేవరకొండ నియోజకవర్గ 8వ,మహాసభ గురువారం పడమటపల్లి గ్రామంలో జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గౌడ సమాజం కోసం నిర్వీరమంగా ఉద్యమించి హక్కుల సాధనకోసం అలుపెరగని పోరు సల్పి సాధించుకున్న అమరుడు గీత పనివారల సంఘం మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మబిక్షం స్ఫూర్తితో ఉద్యమించాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు.ఆసరా పెన్షన్ ను వృతి పెన్షన్ గా మార్చి 5000 రూపాయలు ఇవ్వాలని,ఎక్సగ్రేసియా 10 లక్షలు,ఆర్థిక కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా గీత వృత్తిదారులకు ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.గీత కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు పరిష్కరించాలని అదిశగా ఎప్పటికప్పుడు ప్రభుత్వాలపై సమర శంఖం పూరించాలని తెలిపారు.అఖిల భారత గీత పనివారల సమాఖ్య నిర్మించి,అధ్యక్షుడుగా పనిచేసిన తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలు జయప్రదం చేసేందుకు గీత పనివారల సంఘం నాయకులు పెద్దఎత్తున పాల్గొని డిసెంబర్ 9,10తేదీల్లో జరిగే మహాసభలు జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈ మహాసభలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరస్వామి,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.మైనోద్దిన్, తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా,చింతపల్లి పుల్లయ్య, కుంభం జయరాములు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవఅధ్యక్షులుగా-చింతపల్లి పుల్లయ్య,అధ్యక్షులుగా-కుంభం జయరాములు, ఉపాధ్యక్షులుగా -కుంభం సత్తయ్య,బాల్ చందర్,కార్యదర్శిగా-పందుల యాదయ్య, సహాయ కార్యదర్శులుగా-కాటం కృష్ణయ్య, కుంభం లక్ష్మయ్య,కార్యవర్గ సభ్యులుగా- మేళ్ల నారయ్య, కాకునూరి కొండల్, పాలకుర్ల బాలయ్య, పల్స వీరయ్య,జైహింద్, ఎరుకలి వీరయ్య, కాటం గోవర్ధన్, పందుల సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ధాన్యం అమ్మిన రైతులకు నగదును రైస్ మిల్లర్ల యాజమాన్యాలు వారంలోపు చెల్లించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు ప్రాంతాలలో ఇప్పటివరకు 80% పంట పొలాలు వరి కోతలను పూర్తి చేసుకున్నాయి. భూ యాజమాన్యాల కన్నా , కౌలు రైతులు ఈ వానకాల సీజన్లో వరి ధాన్యాన్ని సేద్యం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో వాతావరణ పరిస్థితులు అనుకోలేయించడంతో భారీగా దిగుబడి రావడం తో రైస్ మిల్లుల యాజమాన్యాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తూ అమ్మిన ధాన్యానికి చెల్లింపు చేసే విధంగా బిల్లుపై 30 రోజుల నిబంధనవిస్తూ షరతులు పెడుతున్నారని అన్నారు. 30 రోజులకు విధించడంతో కౌలు రైతులు పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులతో పాటు వరి కోత మిషన్లకు, కిరాయి ట్రాక్టర్ల యాజమాన్యాలు పంట కో సిన వెంటనే డబ్బులు ఇయ్య మనడం తో రైతుల పరిస్థితి దయానందంగా మారి రైస్ మిల్లుల యాజమాన్యాలను అడుగుతే వందకు రూపాయలు తక్కువతో నగదును కొంత మొత్తంలో చెల్లిస్తూ కనీసం 20 రోజుల తర్వాత ధాన్యం అమ్మిన పైకం ఇస్తున్నారని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ విషయంపై గురువారం రెవెన్యూ డివిజన్ అధికారి కి రైతు సంఘాల ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ధాన్యం అమ్మిన వారంలోపు డబ్బును అందించేటట్లు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





## ధరణి పోర్టల్ ను రద్దు చేయాలి మాజీ శాసనసభ్యులు బాలు నాయక్

కొండ మల్లేపల్లి నవంబర్ 24 వార్త మిర్రర్ : భూ సమస్యల పరిష్కరం కోసం ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని బాలు నాయక్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని,పొడు భూముల సమస్యలు పరిష్కరించాలని కొండమల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం రాస్తారోకో, తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తహశీల్దార్ కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. పిసిసి మెంబర్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు యువకులు గ్రామపంచయితి ల సర్పంచులు, వార్డ్ మెంబర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

చౌటుప్పల్ వార్త మిర్రర్: శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయములో నిత్య అన్నదాన కార్యక్రమములో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉబ్బు వెంకటయ్య వరమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారులకు అన్న దానము నిర్వహించడము నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి జెడ్పిటిసి, ఉప్పు భద్రయ్య, వైస్ ఎంపీపీ, కౌన్సిలర్ శైలజ భాస్కర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మంజుల, రెక్కల సుధాకర్ రెడ్డి, వీరమల్ల సత్తయ్య గౌడ్ తూర్పాటి శంకర్ స్వామి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి స్వామి, కాంశెట్టి భాస్కర్ స్వామి, దేవరపల్లి గోవర్ధన్ స్వామి, ఉప్పు ఆంజనేయులు, జెల్లమురళి, సుక్క సుదర్శన్, ఉప్మాగుల నాగరాజు, నర్సింహ రెడ్డి స్వామి, గంట నాగరాజు, దొనకొండ కృష్ణ, తదితర భక్తులు పాల్గన్నారు.





## ఉమెన్స్ వరల్డ్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్

గడ్డిఅన్నారం, వార్త మిర్రర్, నవంబర్ 24 : గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ లో కాలనీ ఉమెన్స్ వరల్డ్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ ఉమెన్ వరల్డ్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చేపట్టవలసిన అభివృద్ధి పనులపై అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు.



## గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం: బాతరాజు సత్యం

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో దివిస్ లాబరేటిస్ లిమిటెడ్ వారి 17,40,432/- అంచనా విలువతో రెండు అదనపు తరగతులు కోసం మొదటి అంతస్తు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పంతంగి గ్రామ సర్పంచ్ బాతురాజు సత్యం మాట్లాడుతూ దివీస్ వారు పంతంగిలో సిసి రోడ్లు డ్రైనేజీలు అండర్ డ్రైనేజర్ వాటర్ ట్యాంక్ మోడల్ నేచర్ ఫారెస్ట్ అభివృద్ధి చేశారని అన్నారు, అలాగే ఎంపీపీ పాఠశాల లో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించారన్నారు సుమారు కోటిన్నర రూపాయలు ఖర్చుపెట్టి గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు, ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పుస్తకాలు యూనిఫార్మ్ స్కాలర్షిప్ అందిస్తుందన్నారు, దివిస్ వారికి పంతంగి గ్రామ తరపున కృతజ్ఞతలు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోయ లింగస్వామి వార్డ్ మెంబర్స్ వేణు లింగస్వామి కల్పన నాగరాణి విద్య కమిటీ చైర్మన్ భగత్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.,



## విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీం

ఎల్బీనగర్, వార్త మిర్రర్, నవంబర్ 24 : ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు రాచకొండ షీ టీం బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పిల్లలు ప్రతి అంశం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి క్షణ క్షణం చుట్టూరా జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని, ఎవరైనా అకారణంగా ఇబ్బందులు సృష్టిస్తే వెంటనే తమకు తెలియజేయాలన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సిఫార్స్ తో చౌటుప్పల్ కు చెందిన కల్లూరి అనుదీపిక %ూ/శీ% స్వామికి 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో లబ్ధిదారునికి అందజేశారు. లబ్ధిదారుడు సీఎం కేసీఆర్ కి, ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం జడ్పిటిసి భానుమతి వెంకటేష్ గౌడ్, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు వెంకటేశం, చెరుకు వెంకటేశం పాల్గొన్నారు...

## ప్రభుత్వ అధికారులకు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ప్రజా రవాణాకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా నవంబర్ 24 హుజూర్ నగర్ మండల ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి గురువారం మధ్యాహ్నం అన్యాయంగా హుజూర్ నగర్ మునిసిపాలిటీ వారు తన ఇంటిని కూల్చివేసినారని ఇందిరా చౌక్ వద్ద ఎలాంటి అనుమతి లేకుండా పిల్లుట్ల శ్రీనివాస్, కందుకూరి ఉపేందర్, వెంపటి నాగమణి, కొత్తకుంట శ్రీ లక్ష్మి, సత్తునగయ్య, ముదిగొండ వెంకటప్పయ్య, దాసరాజు నారాయణ , కుక్కల వెంకన్న మరియు మరికొంత మందితో కలసి ధర్నా నిర్వహించి ప్రభుత్వ అధికారులకు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పర్చగా వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు పర్చనైనదని ఎస్సై వెంకట్ రెడ్డి ప్రకటన లో పేర్కొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని టూ వీలర్ మెకానిక్ యాకోబుకు తలకు బలమైన గాయాలు

### స్పందించి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించిన నాయకులు



వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 24 : హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం బ్రిడ్జి మీద గుర్తు తెలియని వాహనం ఢీకొని హుజూర్ నగర్ పట్టణానికి చెందిన టూ వీలర్ మెకానిక్ యాకోబుకు తలకు బలమైన గాయాలు కాగా అటువైపు నుంచి వస్తున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్ రావు ఊదర వెంకయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మీసాల కిరణ్ చుట్టుపక్కల రైతులు 108 కి ఫోన్ చేసి హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పటల్ కు తరలించడం జరిగింది.

# యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### ఉచిత డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన : గండ్ర దంపతులు





రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని ఎస్ ఎల్ ఎన్. ఫంక్షన్ హాల్ లో జిఎంఆర్ఎం ట్రస్ట్ సీఈఓ గండ్ర గౌతమ్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ శిక్షణా శిక్షణను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి , ఆయన సతీమణి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ %ద% భూపాలపల్లి జిల్లా తెరాస పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి పాల్గొన్నారు. గండ్ర మోహన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర దంపతులు మాట్లాడుతూ. జిఎంఆర్ఎం. ట్రస్ట్ అధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న సామాజిక సేవల్లో బాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లో గత 100 రోజులు ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్ ఉద్యోగాలకు మంచి భోజనం తో పాటు ఉచిత బోధనా శిక్షణ అందించడం జరిగింది .ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న దాదాపు వెయ్యి మంది నిరుద్యోగ యువత శిక్షణా పొందడం జరిగింది. అదే విధంగా నిరుద్యోగ యువతి యువకులు స్వయం ఉపాధి కల్పన కొరకు ఉచిత డ్రైవింగ్ శిక్షణా ఏర్పాటు చేసి భూపాలపల్లి మండలం లో దాదాపు 1000 మందికి డ్రైవింగ్ నేర్పి,ఉచితంగా లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా నేడు రేగొండ మండలంలోని యువత కొరకు ఉచిత డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఉపయోగించుకోవాలి. అలాగే షర్మిలవి మతిలేని మాటలు పాదయాత్ర పేరుతో వస్తున్నారు. అని,వారి పట్ల కొంత అప్రమత్తం గా ఉండడం అవసరం అని అన్నారు. కొండల్ రావు నీ బినామీ కాదా ? చిట్యాల మండలం శాంతి నగర్ లో ఉన్న 200 ఎకరాల భూమి నీది కాదా! బయ్యారం ఉక్కు గనులను స్టీల్ ఫ్యాక్టరీ పెట్టి దోచుకోవాలని చూసింది మీరు కాదా! రాజకీయం కోసం చినాన్నను చంపిన కుటుంబ నేపథ్యం నీది. వలస పాలనను అంతం చేయాలనే సాధించిన ప్రత్యేక రాష్ట్రంలో నీ పాలన అవసరమా. భోగ్గు కుంభకోణం, లిక్కర్ కుంభకోణం, ఇసుక కుంభకోణం చేస్తూ తెలుగు ప్రజలను అడంగా దోచుకుంటున్న మీ అన్న రాష్ట్రంలో నువ్వు పాదయాత్ర చేసి అక్కడి ప్రజల తరపున నీ యాత్రలు చేయి. మేకప్. ఫ్యాకప్ ల యాత్రతో మాకు ఒరిగేది ఏమి లేదు. రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు. క్షేత్రస్థాయిలో కూడా నిజాలు తెలుసుకుని మాట్లాడితే గౌరవం ఉంటుంది. డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి బిడ్డవే కదా మీ మాటలు మీ నాన్నగారి ఆత్మను గోశించేలా ఉన్నాయన్న విషయం యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు. దోచారు,దాచారు అన్నావే ఏమి దాచారు ఏమి దొచారో నిరూపించాలి.కుటుంబ పాలన చేసేది మీరు మీ అన్న తో గిట్టక ,అధికారం కోసం కుటుంబాన్ని పక్కన పెట్టి వచ్చి చేస్తున్న నీది రాజకీయ అభిలాష కాదా. నీ పాదయాత్రతో తెలంగాణ ప్రజలకు ఒరిగేది ఏమీలేదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో వ్యతిరేక పాత్ర పోషించిన నువ్వు తెలంగాణ గడ్డ మీద నిలిచే నైతిక హక్కు నీకు లేదు. మా నాయకుడు సీఎం కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా సంక్షేమాభివృద్ధి పథలకాలను అమలు చేస్తున్నారు. నీ కథలు,నీ యవ్వారం నీ అన్న ప్రభుత్వం పై చేయడం మంచిది . లేదంటే మా తెలంగాణ ప్రజలు నిన్ను తరిమి కొట్టడం తథ్యం అని గండ్ర దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి గండ్ర అభిలాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, జి ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నాడిపెల్లి విజ్ఞన్ రావు, ఎంపిటిసిల పోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్రావు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు దాసరి నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పట్టే శంకర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మటికి సంతోష్, సర్పంచ్లు నాడిపెల్లి శ్రీనివాసరావు, కుసుమ రంజిత్, పాత పెల్లి సంతోష్, కట్ల రాణి, జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, ఎంపిటిసిలు ఐలి శ్రీధర్ గౌడ్ , కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ మైస సుమలత భుక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, సాయిని ముత్యం, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, బొట్ల రవి సామ్రాట్, బండి కిరణ్, రూపిరెడ్డి చంద్రారెడ్డి, గంజి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో ఘనంగా ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ జన్మదినోత్సవ వేడుకలు



నేరేడు గోమ్ము నవంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదినోత్సవ వేడుకలు తిమ్మాపురం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నేరదుగొమ్ము అధ్యక్షులు కుంభం నరేష్ గౌడ్ పిలుపు మేరకు యువజన విభాగం గ్రామ ఉపాధ్యక్షులు నారమోని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభంగా జరిగిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి నేడు జిల్లా అధ్యక్షుల వరకు, గ్రామం స్థాయి నుంచి అసెంబ్లీ వరకు రవీంద్ర కుమార్ విజయ వైభవాన్ని కీర్తించారు. నియోజక వర్గంలో ఎక్కడ ఏ ఆపద వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నందుకు మరో సారి ఎమ్మెల్యే కృషిని ఈ సందర్భంగా వేయి నోళ్ళ కీర్తించారు. ఆందరితో కలిపోయే ఆయన వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు, ప్రజా సమస్యలపై ఆయన స్పందించే తీరు రేపటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ పంబాల పాపయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షులు కుంభం వెంకటయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యాసాని గోవర్ధన్ రెడ్డి గారు, కోఆప్షన్ మెంబర్ షేక్ పాష, షేక్ లతీఫ్, బైరెడ్డి కొండల్ రెడ్డి, ఇప్ప జగాల్ రెడ్డి, గంట వెంకటయ్య, యువజన నాయకులు పంబాల ముత్యం, అనీల్ యాదవ్, టోనీ యాదవ్, పార్టీ అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుల్చమ్మ కుంటను అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్



### బిజెపి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఏ.ఈ కి వినతి పత్రం

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ శివారులో గల తుల్చమ్మ కుంటను ఆక్రమనదారుల నుండి కాపాడి కుంటకు చెందిన భూమికి హద్దులను గుర్తించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణశాఖ గుండాల ఆంజయ్య ఆద్వర్యంలో ఇరిగేషన్ ఏ.ఈ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు దర్జాగా ఖబ్జాలు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారించడం సిగ్గుచేటని అన్నారు ఇరిగేషన్ శాఖ అధికారుల. మున్సిపల్ అధికారుల పర్మిషన్ లేకుండా నిర్మాణం చేపట్టినా అధికారులకు చలనం లేదని వెంటనే స్పందించి నిర్మాణం ఆపివేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేకపోతే బీజేపి ఆధ్వర్యంలో ఆందోళనను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య జిల్లాఉపాధ్యక్షుడు అంకురి నరసింహ, పట్టణ ప్రదాన కార్యదర్శి సముద్రాల సహదేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, ఓబీసీ జిల్లా నాయకుడు చండీశ్వర్ ,వాణిజ్య సెల్ కన్వీనర్ అర్ధం రమేష్, పట్టణ ఉపాధ్యక్షుడుగంజి హరి, కిసాన్ సెల్ అధ్యక్షుడు జింకల రవి, ఓబీసీ అధ్యక్షుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు...



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా

### ఆమనగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండ్లి రాములు

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మరియు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి ఆదేశాల మేరకు అమనగల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి పోర్టల్ రద్దు, రైతు భీమా, రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేయాలని భారీ సంఖ్యలో, నాయకులతో కలిసి రైతు సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం నాయబ్ తహసీల్దార్ కి మెమొరాండం సమర్పించడం జరిగింది. బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఎం ఎ ఖలీల్,యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కార్యదర్శి నేనవత్ కృష్ణ నాయక్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి వస్పుల శ్రీశైలం, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కొప్పు రాఘవేందర్, హలీం యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఖాదర్,మహేష్, సురేష్ సురేష్, రాజా, పత్య, పాల్గొన్నారు

# దాతలను సన్మానించిన అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ

### దేవాలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎనలేనిది

### కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధి

### దినదినాభివృద్ధి చెందుతున్న అభయాంజనేయ స్వామి దేవాలయం



దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ :: అభయాం జనేయ స్వామి దేవాలయంలో భక్తులు దాతలు ఇప్పటి వరకు దేవాలయానికి అందిస్తున్న సహకారం ఎన్నటికీ మరువలేనిదని అభయాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు ఉప్పల సత్తయ్య రామావత్ శంకర్ నాయక్ పున్న పర్వతాలు తిరందాసు వెంకటేశ్వర్లు గంజి రాజలింగం రాపోలు మధు అన్నారు. అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా దేవాలయానికి ఆర్థికంగా వివిధ రూపాలలో సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా అభయాంజనేయ స్వామి దేవాలయం విరజిల్లుతుందని అన్నారు. నిత్యం వందలాది మంది భక్తులు మంగళ శనివారం సందర్శించి పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గడచిన ఐదు సంవత్సరాలలో దేవాలయం దినదినాభివృద్ధి జరిగిందని అందుకు సహకరిస్తున్న దాతలకు దేవాలయం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మహి మాహితమైనటువంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇప్పటికే భక్తులు తమ కోరికలను తీర్చుకొని దేవాలయాన్ని సందర్శిస్తూ స్వామివారిని కొలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాములు నాయక్ సుగుణ దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఊరుకొండ రాంబాబు ,జక్క వెంకటేష్ ,వాస చంద్రయ్య ,బెలిదే శ్రీను ,గంధం వసంత ,పురోహితులు కిషోర్ శర్మ పగిళ్ల శీను ,గడ్డం రాములు,రాంబాబు నాయక్ రావిరాల మురళి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో వెంటనే ధరణి వ్యవస్థను రద్దు చేయాలి

### అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి: జీఎస్సార్

రేగొండ : వార్త మిర్రర్ : రాష్ట్రంలో వెంటనే ధరణీ వ్యవస్థను రద్దు చేసి, తప్పుగా నమోదైన భూముల సమస్యను పరిష్కరించాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రేగొండ మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు మండల పార్టీ అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా. గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. తెలంగాణలో అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడానికి తీసుకువచ్చిన ధరణీ పోర్టల్ లో లోపాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం భావిస్తున్నట్లు భూ సమస్యలకి పరిష్కారం దక్కకపోగా, కొత్త సమస్యలు వస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా, గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలోని మండల లోని అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు వివిధ భాగాల మండల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కిసాన్ సర్ యూత్ కాంగ్రెస్ అని విభాగాల అధ్యక్షులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038